జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 8 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8

# గిరిజన విద్యార్థుల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి




**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన**

బూర్గంపహాడ్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి): గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని కృష్ణ సాగర్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల

మిగతా 2లో...

# ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే..



దమ్మపేట, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డ్వాక్రా మహిళలకు మహిళా శక్తి పథకం కిందమంజూరుఅయిన యూనిట్లను అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. ఈక్రమంలో మండల పరిధిలోని సుమారు 37లక్షల నిధులతో స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రారంభించిన పలు వ్యాపార యూనిట్లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల మహిళా సమావేశం లో జారే ప్రసంగించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి మహిళ స్వయం శక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యం తో సోనియమ్మ

మిగతా 2లో...



2లో..

# ఆహా.. ఏమి రుచి... తినరా మై మరిచి...

**జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పెంచిన మెనూ**

**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**



# ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తా : ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి): ఈ నెల తొమ్మిది నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రూ 2 లక్షల లోపు రైతు రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరతానని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పథకం ప్రస్తావిస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రస్తావిస్తానని తెలిపారు. ఇతర ప్రధాన అంశాలను ప్రశ్నించనున్నట్లు తెలిపారు.

# పత్తి రైతులపై.. దళారుల దందా..

**పత్తి రైతుల శ్రమను గద్దల తనకు పోతున్న జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం, దళారులు,**

**మద్దతు ధర కంటే తక్కువకే కొనుగోలు**

**మార్కెట్ శాఖ అధికారుల పర్యవేక్షణ కరువు,**

**జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి రైతుల నిరీక్షణ**



2లో...

## ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే...





(మొదటి పేజీ తరువాయి...)

మార్గదర్శనంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయల నిధులను మహిళా శక్తి పథకం కింద విడుదల చేశారని అన్నారు.ఈ పథకం కింద వ్యాపార యూనిట్లను ఏర్పాటు చేసిన మహిళలు కష్టపడి వ్యాపార అభివృద్ధి చేసుకోని పదిమందికి ఉపాధిని కల్పించాలని జారే ఆకాంక్షించారు. మహిళలను కోటీశ్వరులను చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్ర శేఖర్ రెడ్డి,ఏపీఎమ్ నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వాసం రాణీ శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్,జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సోంగ ఏసుమణి,నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వర రావు, చామర్తి గోపీ శాస్రీ తధితరులు పాల్గొన్నారు.

## అధికారుల హామీతో దీక్ష విరమణ

### దీక్ష వద్దకు ఇరిగేషన్ అధికారులు



**జూలూరుపాడు, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి )** గత మూడు రోజుల నుంచి చెరువులు కుంటలు ఆక్రమణలను తొలగించాలంటూ జూలూరుపాడు మండల కేంద్రం వద్ద బి .ఎస్ .పి ,మాల మహానాడు, గోర్ బంజారా పోరాట సమితి నాయకులు దీక్ష చేస్తున్న విషయం విధితమే. శనివారం ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ.డి బాబురావు డి. ఈ కిషోర్ లు దీక్ష చేస్తున్ననాయకుల వద్దకు వచ్చి మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలు ఆక్రమణలపై విచారణ జరిపించి సమస్యకు పరిష్కారం చూపి స్తామని హామీ ఇవ్వడంతో నాయకులు దీక్షను విరమించారు.

# గిరిజన విద్యార్థుల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి...)



నిర్మాణం కొరకు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వరకు చదివి పై చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గిరిజన విద్యార్థులు పదో తరగతి వరకు చదివి ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి సరియైన పాలిటెక్నిక్ జిల్లాలో లేనందున పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషివలన ఇక్కడ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయిందని, కానీ ప్రస్తుతం ఈ కళాశాల మణుగూరులో నడుస్తుందని, ఇక్కడ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ భూమి 10 ఎకరాల అవసరం ఉన్నందున రెవెన్యూ వారితో సర్వే చేయించగా 10 ఎకరాల స్థలం ఒక దగ్గర దొరకలేదని అందువలన కళాశాల నిర్మాణానికి జాప్యం జరిగిందని, ప్రస్తుతం గురుకులం కళాశాల దగ్గర ఉన్న సిబ్బంది నివాసగృహాలు పురాతనమై కూలిపోయే స్థితిలో ఉన్నందున వాటిని పూర్తిస్థాయిలో కూలగొట్టి సిబ్బంది క్వార్టర్స్ ను వేరే దగ్గర నిర్మాణం చేపట్టి ఇక్కడ ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిలో అన్ని రకాల సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు అతి త్వరలో చేపట్టి నిర్మాణం పూర్తి కాగానే మణుగూరులో ఉన్న కళాశాలను ఇక్కడ షిఫ్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది తెలుసుకున్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఎక్కువగా మక్కువ చూపుతున్నందున విద్యార్థుల యొక్క ఆట తీరును గమనించి అన్ని రకాల క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేస్తానని, విద్యార్థులు ఇష్టమైన క్రీడలలో పాల్గొని రాష్ట్రస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి కళాశాలకు మరియు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ ముని నాయక్, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి రైతులపై దళారుల దందా

**అశ్వాపురం, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి**



పత్తి కొనుగోలులో అడ్డు అదుపు లేకుండా దళారుల దందా కొనసాగుతుంది. జిన్నింగు మిల్లుల యజమాన్యం దళారులు గుమ్మక్కై పత్తి రైతు శ్రమను దోచుకుంటున్నారు. మద్దతు ధర కంటే తక్కువ ధరను కేటాయించి పత్తి రైతులను మోసం చేస్తున్నారు.తేమ పేరుతో దళారులు జిన్నింగ్ యజమానులు బిగించిన ఉచ్చులో పడి బలవుతున్న పత్తి రైతు.మిల్లుల యజమానులు మాత్రం దళారుల ద్వారా వచ్చే పత్తిని కొనుగోలు చేస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం విచ్చలవిడిగా జరుగుతున్న మోసం. 8 నుంచి 12 శాతం తేమ కలిగిన పత్తిని కొనుగోలు చేయాలని ప్రభుత్వం విధించిన నిబంధనలు దళారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం కు వరంగా మారింది. రైతన్నలు అద్దె వాహనంలో తేమ పత్తిని తీసుకొస్తే తిరస్కరిస్తున్నారని ఫలితంగా రైతులు జిన్నింగ్ మిల్లు వద్ద మూడు నుంచి పది రోజుల వరకు పడిగాపులు కాస్తున్నారు రైతులు. అద్దె వాహనంలో పత్తి తీసుకురావడం వల్ల వెయిటింగ్ చార్జెస్ ఇచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల రైతు వెయిటింగ్ చార్జెస్ 1500 నుంచి ₹2,000 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల పత్తి రైతు మీద భారం పడుతుంది. రైతుల వద్ద నుండి పత్తిని 5,100 కొనుగోలు చేసి తేమ కలిగిందని తిరస్కరిస్తున్నారు దీనితో రైతు రోజుల తరబడి జిన్నింగ్ మిల్లుల వద్ద దళారులను ఆశ్రయించడం వల్ల తక్కువ ధరకే విక్రయిస్తున్నారని రైతుల ఆవేదన. రైతు దగ్గర నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువగా ధరకు జిన్నింగ్ మిల్లుల యాజమాన్యానికి విక్రయిస్తున్నారని సమాచారం. దళారులు కింటా పత్తిపై 600 నుంచి వెయ్యి రూపాయలు మిగిల్చుకుంటున్నారని ఇందులో జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు దళారులు సగం సగం పంచుకుంటున్నారని యదేచ్చగా పత్తి దంద జరుగుతున్నప్పటికీ మార్కెట్ శాఖ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయని సమాచారం ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల ఆవేదనను అర్థం చేసుకుంటారని కోరుతున్నాం.

# ఆహా.. ఏమి రుచి... తినరా మై మరిచి...

**కొత్తగూడెం, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** గిరిజన విద్యార్థుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందనేది ప్రభుత్వం నిజం చేసింది. గిరిజనుల విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించేందుకు ఒక అడుగు ముందుకు వేసింది.వెరసి జిల్లాలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం మెనూ పెంచి వాళ్ల సంపూర్ణ ఆరోగ్యం కోసం శ్రీకారం చుట్టింది.గత ప్రభుత్వంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో అమలు అయ్యే చాలి చాలని మెనూతో అనేక అవస్థలను ఎదుర్కొన్న విద్యార్థుల కోసం ఈ ఏడాది దూర దృష్టితో ప్రభుత్వం పాత మెనూతో పాటు రేట్లను పెంచి కొత్త మెనూను ప్రవేశ పెట్టింది.ప్రవేశ పెట్టిన మెనూను డిసెంబర్ 1 నుంచి జిల్లా వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో అమలు అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారి చేసింది. గతంతో పోల్చుకుంటే 3 నుండి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి రూ. 950 ఖర్చు పెట్టింది. ఈ ఏడాది ఒక్కొ విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1330 ఖర్చు పెడుతుంది. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు గతంలో రూ. 1100 ఉండగా ఈ ఏడాది ఒక్క విద్యార్థికి 1540 రూపాయలను కేటాయించింది. అంతటితో ఆగకుండా గిరిజన కళాశాల విద్యార్థులకు పాత మెనూ ప్రకారం ఒక్క విద్యార్థికి రూ. 1500 ఉండగా ప్రస్తుతం పెంచిన మెనూ ప్రకారం రూ. 2100 పెంచింది. పెంచిన మెనూ ప్రకారం తప్పనిసరిగా గిరిజన ఆశ్రమ పాఠశాలతో పాటు సంభందిత కళాశాలలు కూడా తప్పకుండా మెనూ పాటించేందుకు సంభందిత ఉన్నత అధికారులు క్రమం తప్పకుండా పర్యవే క్షించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీచేసింది. కొత్త మెనూ ప్రకారం ఎవరైతే నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సంభందిత వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసింది.

### అబ్బుర పరిచే మెనూ... ఆహా ఏమి రుచి...

గత పాత మెనూ ప్రకారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం పూటనే చికెన్ తో భోజనం పెట్టాల్సి ఉంది. ఆ మెనూ ప్రకారం ఒక్క విద్యార్థికి నెల రోజుల వ్యవధిలో సుమారు 500 గ్రాములు చికెన్ పెట్టాల్సి ఉంది. అయితే ఈ నాటి ప్రభుత్వం బుధవారం రాత్రి కూడా చికెన్ పెట్టాలని నిభంధనను జారీ చేసింది. కొత్త మెనూ ప్రకారం ఒక్కొక్క విద్యార్థికి 800 గ్రాముల చొప్పున చికెన్ వడ్డించాల్సి ఉంది. దీంతో పాటు గిరిజన కళాశాలలో నెలకు నాలుగు సార్లు విద్యార్థికి 600 గ్రాముల చొప్పున చికెన్ వడ్డించాల్సి ఉండగా ఈ ఏడాది నెలకు 8 సార్లు చొప్పున ఒక్కొ విద్యార్థికి కెజి చికెన్ తగ్గకుండా పెట్టాల్సి ఉంది.

### భద్రాద్రి జిల్లాలో 50 గిరిజన ఆశ్రమ పాఠశాలలు ... విద్యార్థుల సంఖ్య 14 వేలు

విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని వడ్డించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విద్యా కమిటీ ద్వారా రూపు దిద్దుకున్న కొత్త మెనూను అమలు చేసేందుకు ఒక వైపు శ్రీకారం చుడుతూనే మరో వైపు మాంసాహారం భోజనంతో పాటు పోషక విలువలతో కూడిన మెనూను అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో విద్యార్థికి ఉదయం పూటనే అల్పాహార విందుగా పోషక విలువలతో కూడిన పండ్లు , గుడ్డు, పాలు సరఫరా చేసింది. ఈ ఏడాది పెంచిన మెనూతో పాటు రాగి మాల్ట్ తో పాటు బూస్ట్ పాలు, ఇడ్లి, బొండాలతో పాటు అటుకులతో కూడిన ఉప్మాతో పాటు స్వీట్ రూపాన పల్లి చెక్కను విద్యార్థులకు అందించనుంది. ప్రస్తుత ఐటిడి ఏ డిడి పర్యవేక్షణలో సుమారు 20 వేల మంది విద్యార్థులు ఈ కొత్త మెనూను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారు.

### మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు...డిడి మణెమ్మ

విద్యార్థులను దృష్టి లో పెట్టుకుని ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన, పెంచిన మెనూను తప్పని సరిగా ఆశ్రమ పాఠశాలలో అమలయ్యే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు పాటించకపోతే వారిపై ఎలాంటి చర్యలకైనా పూనుకోక తప్పదని ఐటిడిఎ డిడి మణెమ్మ హెచ్చరించారు. పెంచిన మెనూను అమలు అయ్యే విధంగా ఆశ్రమ పాఠశాల పరిసరాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు ,మేధావులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని కోరారు. ఈ ఏడాది పెంచిన మోనూతో గిరిజన విద్యార్థుల మోములో వికాసం వెల్లి విరుస్తుంది.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

### మండలంలో సీఎం కప్ పోటీలను ప్రారంభించిన కొత్వాల



కొత్తగూడెం కలెక్టరేట్ డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ, చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించి, జాతీయ, అంతర్జాతీయంగా పేరొందాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలన పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నది. దానిలో భాగంగా శనివారం పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో సీఎం కప్ క్రీడా పోటీలను మండలంలోని పంచాయతీ స్థాయి పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నది. శనివారం క్రీడా పోటీలను రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయిలో ఆడటానికి నైపుణ్యం పొందాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారికి తగు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎన్ పరంధామరెడ్డి, తహసీల్దార్ జి వివేక్, ఎంపీడీఓ బి నారాయణ, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, ఏపిఓ రంగా, ఏపీఎం రాంబాబు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మెలిగే మహేష్, పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, బండి నాగరాజు, ఉండేటి శాంతివర్ధన్, పాకలపాటి రోశయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు నేటి యువతకు ఆదర్శనీయం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు

### పేద ప్రజలకు దుప్పట్లు పంచి మానవత్వాన్ని చాటుకున్న నేతాజీ యువజన సంఘం



కొత్తగూడెం కలెక్టరేట్ డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)

మానవసేవే మాధవసేవ గా భావించి, నిరాశ్రయులు, అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత సేవా భావం అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు పిలుపునిచ్చారు. శనివారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచ లోని పెద్దమ్మ తల్లి గుడి, బస్టాండ్ సెంటర్, సీ కాలనీ గేట్, తదితర ప్రాంతాల్లోని నిరాశ్రయులకు నూకల రంగారావు చేతుల మీదుగా రగ్గులు, బెడ్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ నేతాజీ యువజన సంఘం చేస్తున్న సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా చలికాలంలో ఫుట్ పాత్ ల పై ఉండే నిరాశ్రయులకు రగ్గులను పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. సేవ చేసే అదృష్టం కూడ అందరికి రాదన్నారు. ఎముకలు కొరికే చలి లో దుప్పట్లు లేకుండ రోడ్డ పక్కన పడుకుంటున్న నిరాశ్రయులు, అభాగ్యుల బాధలు గుర్తించిన అహ్మద్ వారికి రగ్గులు పంపిణీ చేయటం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం అహ్మద్ మాట్లాడుతూ సమాజంలోని పేద వారికి సేవలు చేయటంలోనే ఆనందం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె. అహ్మద్, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండల రావు, డాక్టర్ నామా బుచ్చయ్య, సీనియర్ జర్నలిస్ట్ లు యం.డి జైనుల్లాబుద్దిన్, అబ్బురాం, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి జూనియర్ అసిస్టెంట్ రేణుక, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు సోమ్మిశెట్టి భార్గవ్ సాయి, జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఏవి రాఘవ, సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, యం.డి.అబ్దుల్ రజాక్, జె.విక్రం, సయ్యద్ అంజద్, కొమ్రరాజు విజయ్, ఓం ప్రకాష్, యం.డి. ఏజాజ్, యం.డి ఆసిఫ్, యం. శ్రీరాము, యం.కృష్ణ, కొల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ లో పలు ఉద్యమకారుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జలగం

కొత్తగూడెం కలెక్టరేట్ డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)

కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జలగం వెంకట్రావు శనివారం పాల్వంచలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాల్వంచలో వివిధ కారణాల తో మరణించిన తన ముఖ్య అనుచరులు, తెలంగాణ ఉద్యమకారులు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన ముద్దంగుల శ్రీనివాస్, పాదిలి సూరిబాబు, ఎడెల్లి శ్రీనివాస్, సయ్యద్ జకీ ఉల్లాహ్ ల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం పర్యటన మార్గం మధ్యలో అనుకోకుండా కనిపించిన తన అనుచరుడు మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ ను పరామర్శించారు. అనంతరం జలగం మాట్లాడుతూ తన అనుచరుల మరణం తీరని లోటని అన్నారు. తనకు అన్ని వేళల్లో వెన్నుదన్నుగా ఉన్న ఉద్యమకారులైన తన అనుచరులను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని, ఆయా కుటుంబాలకు ఏ అవసరమున్న తనను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.యు.ఎఫ్. జిల్లా అధ్యక్షులు మంజూర్ అలి, జలగం ముఖ్య అనుచరులు టి.యు.ఎఫ్. యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్, స్వేరో జిల్లా అధ్యక్షులు కేసరి రవీందర్, టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, శ్రీపాద సత్యనారాయణ, చెన్నమల్లు, బొల్లం భాస్కర్, సయ్యద్ యాకూబ్ అలి, ఎండి అక్బర్, నూరత్ మురళి, సయ్యద్ నమీ, అప్పలనాయుడు, గుగులోత్ దుర్గాప్రసాద్, కల్లోజి నాగరాజు, సురేష్ నాయక్, మురళీకృష్ణ, మౌలాలి, రాజ్ కుమార్, కొండపల్లి సీతారామయ్య, హసీబ్, సంపత్ కుమార్, బిల్లా సృజిత్, వీరభద్రం, జగన్ పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే...



దమ్మపేట, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న క్లస్టర్ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే తాను క్రీడాకారులతో కొద్దిసేపు వాలిబాల్ ఆడి అక్కడి వారందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణీ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సొంగ ఏసుమణి, నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, దాసరోజు బ్రహ్మం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి, ఐఐఎంలలో ట్యూషన్ ఫీజు రియంబర్స్మెంట్



ఇల్లందు, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎస్.సి.డబ్ల్యు.ఎ. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను భారతదేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలుగా పేరొందిన ఐఐటి, ఐఐఎంలలో ఉద్యోగుల పిల్లలు ఎవరైనా అడ్మిషన్ పొందినచో వారు ప్రతి సంవత్సరం చెల్లించవలసిన ట్యూషన్ ఫీజును సింగరేణి సంస్థ ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ ద్వారా చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ రియంబర్స్మెంట్ ను సంబంధిత కోర్సు ప్రతి విద్యా సంవత్సరానికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ రియంబర్స్మెంట్ ను పొందుటకు 2025 జనవరి 31 లోగా సంబంధిత అధికారి ద్వారా దరఖాస్తు చేయడంతో పాటు ఐఐటి, ఐఐఎంలలో పొందిన అడ్మిషన్ లెటర్, ట్యూషన్ ఫీజు రసీదును జతపరచాలని సూచించారు.

# డబల్ బెడ్ రూమ్ గృహాల కేటాయింపు ప్రక్రియలో నిబంధనలు, పారదర్శకత పాటించాలి

### భద్రాచలం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) నాయకుల డిమాండ్.

భద్రాచలం టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)

భద్రాచలం పట్టణంలోని నిర్మించిన డబల్ బెడ్ రూమ్ గృహాల కేటాయింపు ప్రక్రియలో రెవెన్యూ అధికారులు ఏజెన్సీ ప్రాంత నిబంధనలు, పారదర్శకత పాటించడం లేదని భద్రాచలం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో లబ్ధిదారుల్ని ఎంపిక చేసి వారికి ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ గృహాలు కేటాయింపు జరగలేదు, కానీ కరకట్ట నిర్మాణంలో నిర్వాసితులు అవుతున్న వారికి డబల్ బెడ్ రూమ్ లు గృహాలు కేటాయింపు పేరుతో, వారితోపాటు కొంతమంది అనర్హులను అక్రమంగా జాబితాలో చేర్చి గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు అన్యాయం చేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే ఈరోజు పీసా నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అనుమతి లేకుండా భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఎలాంటి సమాచారం లేకుండా రెవెన్యూ అధికారులు శనివారం ఉదయం 8:00 గంటల సమయంలో గ్రామసభ నిర్వహించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులకు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికార్ల కు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్యవేదిక నాయకులు పూనెం వీరభద్రం, పాయం రవివర్మ, ముర్రం రమేష్ దొర, జగ్గా పుల్లయ్య, కుంజా శ్రీను, కొమరం భద్రమ్మ, నరసింహారావు ఆదివాసీలు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



భద్రాచలం టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)

భద్రాచల మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం స్థానిక అయ్యప్ప కాలనీలో పట్టణ అధ్యక్షుడు దేగల శివ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దళితుల తలరాత మారలేదని అన్నారు. ఎస్సీ కమ్యూనిస్టు హాలు 42 లక్షల రూపాయలతో శాంక్షన్ అయి నాలుగు సంవత్సరాలు కాలమైన ఇప్పటివరకు కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తికాలేదని, దీని మీద జిల్లా కలెక్టర్ కాంట్రాక్టుల మీద చర్యలు తీసుకోకపోతే మాల మహానాడు నుంచి నిరాహార దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమంచి సాత్విక్, బర్లరామకృష్ణ, శాంతి రాజు, దేగల వంశీ, దేగల పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డుతో పాన్ కార్డు లింక్ చేసుకోవాలి

**ఇల్లందు, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి:**



2023–24 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులు ఆధార్ కార్డుతో పాన్‌కార్డు లింక్‌ను డిసెంబర్ 31 వరకు పూర్తి చేసుకోవాలని ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. శనివారం జియం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సింగ రేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులకు ఎవరైతే ఆదాయపు పన్ను రిటర్న్స్ పొందుపరిచేందుకు అవకాశం కోల్పోయి ఉన్నారో, వారికి చివరి అవకాశంగా ఆధార్ కార్డు తో వారి పాన్ కార్డు లింక్ చేసుకున్న అనంతరం ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 139(4) ప్రకారం బిలేటెడ్ టాక్స్ రిటర్న్స్ పొందుపరచడం జరుగుతుందన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన అర్హత కలిగిన రిఫండ్‌క్లెయిమ్స్‌పొందవచ్చని పేర్కొన్నారు. ఉద్యోగులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలి

### సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**



పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకేటాయింపులు చేయాలనీ, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలనీ, అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలనీ,లబ్ధిదారుల ఎంపిక లో రాజకీయ జోక్యం నివారించాలనీ సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ప్రజలకు తెలియకుండా, ప్రచారం లేకుండా అధికారులు హడావిడిగా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం అప్రజా స్వామీక చర్య అని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే పేరుతో, అధికార పార్టీ నాయకుల పేరుతో కేటాయింపులు చేయడం సరైనది కాదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులను రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రచారం లేకుండా హడావిడిగా కొద్దిమంది ఎంపిక చేసిన వారితో గ్రామసభ జరపటంతో అధికార పార్టీ నాయకులతోపాటు అధికారులు సైతం లబ్ధిదారుల ఎంపికలో చేతివాటం చూపించారని ప్రచారం జరుగుతోందని అటువంటి వాటికి తావు లేకుండా చిత్తశుద్ధితో, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అర్హులైన పేదవారికి డబల్ బెడ్ రూములు ఇండ్లు మంజూరు చేయాలి : దాసరి శేఖర్

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి )**



దళిత, గిరిజన, బిసి, ఓసి, వికలాంగులకు అర్హులైన పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయా లని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి శేఖర్ మాట్లాడుతూ భద్రాచలంలో ఉన్నటువంటి డబల్ బెడ్ రూములు అర్హులైన పేదవారికి ఇవ్వాలని గతంలో కూడా 88 డబల్ బెడ్ రూమ్ lu అమ్ముకోవడం అధికారులు జరిగిందని, అప్పుడు పరిస్థితి రాకుండా చూడాలని అనర్హులకు అందకుండా ఇల్లులు ఉండి డబ్బున్న వారే కొనుకుంటున్నారని డబల్ బెడ్ రూములు మంజూరు చేసుకున్నాక అద్దెలకిచ్చుకుంటున్నారని అన్నారు. ఇకనైనా పేదవారికి ఇవ్వకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని నిర్వహిస్తామని దాసరి శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, చిట్టిబాబు దేవరాజ్, రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

**ఇల్లందు, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి:**



ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు ఎస్ఐ డి. సందీప్ కుమార్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలల వసతిగృహం, ప్రభుత్వజూనియర్‌కళాశాలలో ఇల్లందు జాతీయ సేవాపథకం విభాగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీనియర్‌విద్యార్థులు జూనియర్ విద్యార్థులను పరిచయం పేరుతో వికృత చర్యలకు పాల్పడి, దూషించడం, హేళనచేయడం ఏడిపించడం, భయభ్రాంతులకు గురిచేయడం లాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. ర్యాగింగ్ నిషేధ చట్టం – 1997 ప్రకారం సెక్షన్ 4 లో పేర్కొన్న విధంగా 6నెలలుజైలుశిక్షతోరూ. 1000వరకు జరిమానా ఉంటుందని తెలిపారు. ఎంజాయ్ ముఖ్యం కాదని మీ భవిష్యత్తు ముఖ్యమని సూచించారు. మానవ జీవితం అద్దం లాంటిదని విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని, పరిగెత్తే కాళ్లు పనిచేసే చేతులు రాష్ట్రానికి దేశానికి ఎంతైనా అవసరమన్నారు. గంజాయికి డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వాడితే సహనం కోల్పోయి మీ జీవితాన్ని సర్వం కోల్పోకుండా చూసుకోవాలని కోరారు. అమూల్యమైన సమయాన్ని వ్యర్థం చేసుకోవద్దని, సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో ఉంటూ తల్లిదండ్రులు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, ర్యాగింగ్ కు పాల్పడవద్దన్నారు. అనంతరం ఏటీడీఓ ఎస్.రాధమ్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద పెను భూతం డ్రగ్స్, సైబర్ క్రైమ్ అన్నారు. వీటిని నిర్మూలనకు అందరూ కూడా అవగాహన కలిగి ఉండాలని కోరుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నేటి యువత రేపటి పౌరులని, ర్యాగింగ్ కు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ మేనేజర్ శ్యామ్, 14వ వార్డు కౌన్సిలర్ సంద బిందు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లైబ్రరీ అసోసియేషన్ నాయకులు కలం ప్రసాద్, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, ఎస్టీ వసతి గృహ వార్డెన్ చందు, ఎస్టిబిహెచ్ హాస్టల్ వార్డెన్ భరత్ కుమార్, ఏఎన్ఎం శిరోమణి, సంద ప్రవీణ్ కుమార్, విద్యార్థి సంఘ నాయకుడు హరీష్, ఎస్టి వసతి గృహ సహాయకులు సుబ్రమణ్యం, బిసి వసతి గృహ సహాయకులు వినోద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా...



**దమ్మపేట, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి )**

అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో మత్తే సతీష్ వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన అనంతరం వనమా శ్రీనివాస్ రావు కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, నాయకులు దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, అడపా రాంబాబు తధితరులు పాల్గొన్నారు.

## బెండలపాడు వెదురు వస్తువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిఎం



**చంద్రుగొండ, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ):**

చంద్రుగొండ మండలం బండాలపాడు లో బ్యాంబో క్లస్టర్ ద్వారా తయారు చేస్తున్న వెదురు ఉత్పత్తులను జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య బృందం శనివారం పరిశీలించారు. వెదురు ఉత్పత్తుల తయారీ పనులను గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు పరిశ్రమల అభివృద్ధికి ఆయన పలు సలహాలు సూచనలు ఇచ్చారు వ్యాపార విస్తరణ పై సభ్యులకు తగు శిక్షణ ఇవ్వటం ద్వారా మరింతగా వెదురు ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చని తెలిపారు. పక్కనే వెదురు ఉత్పత్తుల మొక్కల నర్సరీని ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఐపిఓ పృథ్వీరాజు, బొర్రా సురేష్, మల్లం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీ జి ఆర్ టి సి లో ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంట్

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి )**




టీజిఆర్‌టీసి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంట్ సౌకర్యం ఇస్తుందని భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలియజేశారు. భద్రాచలం బస్ స్టేషన్ నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణకు చెందిన ఆర్టీసి ఏసి బస్సులల్లో ప్రయాణించే ప్రయాణికులకు స్లీపర్, ఏసి సీటర్–సీపర్, రాజధాని బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు డిసెంబర్ 31 ఈ డిస్కౌంట్ సౌకర్యం అమలోకి రాయితీ ఉంటుందని తెలిపారు. తెలంగాణానికి చెందిన ఎస్సీ స్లీపర్, సీటర్, రాజధాని, గరుడ బస్సుల్లో ఆంధ్ర ప్రదేశ్ వెళ్ళే ప్రయాణికులకు 10శాతం తగ్గింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రయాణికులకు ఉన్నత స్థాయి ప్రయణాన్ని మరింత అందుబాటులో ఉంచడం, సౌకర్యవంతంగా చేయడమే లక్ష్యంగా అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించకోవాలన్నారు. ఈ తగ్గింపు టీ జి ఆర్ టీ సి ఏసీ బస్సుల ద్వారా అందుబాటులో ఉన్న అన్ని రూట్లలో వర్తించబడుతుంది అని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై కళాయాత్ర



**ఇల్లందు, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి పర్యవేక్షణలో బొమ్మెర ముత్యం కళా బృందంచే శనివారం మండలంలోని వివిధ పంచాయతీలలో ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర నిర్వహించారు. ప్రభుత్వం అందించే పథకాలైన 6 గ్యారెంటీలపై అవగాహన కల్పిస్తూ రైతు భరోసా, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, స్వయం సహాయక బృందాలు, ఇంటింటికి కుటుంబ సమగ్ర సర్వే, యువతకు ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇల్లు తదితర అంశాలపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పమ్మి రవి, పాగి వెంకన్న, వెంకట్, నకిరికంటి పాటయంగల కుమారి, గుగులోతు నీల, అమెరికా హుస్సేన్, గ్రామ పెద్దలు ముక్తి కృష్ణ, ముక్తిరాజు, సూర్ణపాక రామకృష్ణ, సువర్ణపాక బాబు దొర పటేల్, కాంపాటి బాబు, బొమ్మెర భద్రయ్య, ప్రజలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక అమోఘం సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం

## శివానామ స్మరణంతో మార్మోగిన ఆలయ ప్రాంగణం





*భద్రాచలం టౌన్, డిసెంబర్ 7(ప్రజాజ్యోతి )*

ఆధ్యాత్మిక అమోఘం అనిపించేలా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగల కమనీయంగా సాగింది. శనివారం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శతభినక్షత్రంకన్యలగ్నముందు శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాది మంది భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక చింతతో భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఉదయం 5 గంటలకే మేలుకొలుపు సేవ అనంతరం స్వామివారికి భక్తుల సమక్షంలో రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అష్టోత్తర నామార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించి నాగదేవతల వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు. మధ్యాహ్నం నుండే కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను ప్రారంభించి స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి సాయంత్రం 5:30 నిమిషాలకు బ్రాహ్మణ సంప్రదాయ బద్దంగా మంత్రనామ జపాలతో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు భైరవ బొట్ల వెంకట రత్నం ఆచార్యులు జరిపించారు. నాలుగు పడగల ఈశ్వర రూపంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవం అంటే ఈ ప్రాంత భక్తులకు అత్యంత ప్రీతికరమైన ఉత్సవంగా భావిస్తారు. ఈ తరుణంలో గతం కంటే సంవత్సరం సంవత్సరానికి కల్యాణ మహోత్సవాన్నితిలకించేభక్తులసంఖ్య నానాటికి పెరుగుకుంటూ వస్తుంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు కావలసిన సౌకర్యాలను కల్పించారు.

### భక్తులకు సేవలందించిన మాగంటి కుటుంబం

శ్రీ వల్లి దేవ సేన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని పునర్మించిన నాటి నుండి ప్రతి సంవత్సరం జరిగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపించడం మాగంటి కుటుంబానికి ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను మాగంటి సూర్యం కుటుంబ సభ్యులే ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా మాగంటి సూర్యం కుమారులైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ దంపతులు మాగంటి రమేష్ బాబు దంపతులు ఉదయం నుండి ఆలయం వద్దకు చేరుకునే భక్తులకి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఆలయ వద్దకు చేరుకోగా వచ్చిన ప్రతి భక్తుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టారు. మాగంటి సూర్యం మనవడైన మాగంటి సాయి సూర్య సైతం ఉదయం నుండే ఆలయ పరిసప్రాంతాలలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకుండా ట్రాఫిక్ పోలీసు వాళ్ళు ఆంక్షలు విధించారు.

# సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరైన కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యుసి నాయకులు

## ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డి




*కొత్తగూడెం ఏరియా, సింగరేణి రుద్రంపూర్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి )*

తేదీ 07-12-2024, హైదరాబాద్ లో నారాయణగూడ లోని ఐ యాంట్ యూసి ఆఫీస్ లో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డి మరియు ఐఎల్ ఓ గవర్నింగ్ బాడీ సభ్యులు శ్రీ సత్యజీత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురూ మాట్లాడుతూ...ఐఎన్టియుసి నుకష్టకాలంలో వదిలేసి అధికారం కోసం వెళ్లిన వాళ్లు మళ్లీ యూనియన్ లో చేరడానికి ప్రయత్నిస్తున్నారని వారిని రానివ్వద్దు అని. అలాగే గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన సమయంలో కొందరి ఇంటి పార్టీ ప్రతినిధుల కోవర్ట్ పనుల వల్ల కొన్ని ఓట్ల తేడాతో ఓటిపోయామని. వచ్చే ఎన్నికల్లో 11 గాను 11 గెలిచేలా సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయత్వంలో ఇప్పటి నుండే కార్యాచరణ మొదలు పెట్టమని. ఎన్నికల్లో ప్రాతినిధ్య సంఘం గా అయినా తర్వాత అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం తో సమన్వయం చేసుకుని అనేక హక్కులు సాధించమని. ముఖ్యంగా నూతన ఉద్యోగ కల్పన, నూతన బొగ్గు గనుల ప్రారంభం, డిపెండెంట్ ఉద్యోగుల వయో పరిమితి 35 నుండి 40 పెంచమని. నైని బొగ్గు గని ప్రారంభించమని. అంతే కాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు 5000 లాభాల బోనస్ ఇచ్చామని. అంతే కాకుండా త్వరలోనే కార్మికుల సొంత ఇంటి కల, పి ఆర్ కే ఎస్ మీద ఐటి మాఫీ వంటి వాటి అమలు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాల సెంట్రల్ కమిటీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా రవీంద్ర భారతి నందు రాష్ట్ర ఐఎన్టియుసి విస్తృతస్థాయి సమావేశంలో ఆల్ ఇండియా ఐఎన్టిసి అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐఎన్ టి యుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మెడలు వంచైనా సరే ప్రతి కార్మికుని హక్కును సాధించే దిశగా పయనిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా అసంఘటిత కార్మికులకు యొక్క జీవన ప్రమాణాలకు అనుగుణంగా లివింగ్ వేజెస్ ఇవ్వాలని, కార్మిక హక్కులను సాధించడంలో ఐఎన్టీయూసీ ముందుంటుందని డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇంత అనుభవం ఉన్నటువంటి నాయకుడు కి మాత్రమే ఉన్నారని మరి ఎక్కడ లేరని అది మన అందరికీ గర్వకారణం అని తెలియజేస్తూ కాంగ్రెస్ రాష్ట్రానికి మార్గదర్శకాలు అని తెలియజేస్తూ ఏ పిలుపునిచ్చిన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని తెలియజేశారు. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణికి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలు ఏమైతే ఉన్నాయో అవి నెరవేర్చే విధంగా ముందుకు వెళ్తామని అదేవిధంగా యూనియన్ పటిష్టం కోసం నాయకులు మరియు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కార్మికుడికి ఏ కష్టం వచ్చినా ముందు ఉంటుందని ఆ విధంగా పనిచేయాలని ప్రతి సమస్య పరిష్కారం ద్వారా మాత్రమే జరుగుతుందన్న విషయం మీ అందరికీ తెలుసు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి సి నుండి సెంట్రల్ కౌన్సిల్ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, ఎండి రజాక్, రావి నాగేశ్వరరావు, బూటిక రాజేశ్వరరావు, జీదుల, రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య కోటి, బాలకృష్ణ, అన్ని ఏరియాలో సెంట్రల్ కౌన్సిల్ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు,

# 14 వరకు మెగా లోక్ అదాలత్

*టేకులపల్లి, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:*

సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో వహిస్తున్న లోక్ అదాలత్ కేసులు సత్వర పరిష్కారానికి వేదికగా మారుతుందని టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ అన్నారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 9 నుంచి 14 వరకు నిర్వహించే మెగా లోక్ అదాలత్ లో పాల్గొనాలని ఎస్సై పోగుల సురేష్ అన్నారు. శనివారం టేకుపల్లి పోలీస్ స్టేషన్ లో అయినా మాట్లాడుతూ కేసుల్లో రాజి పడదగినేది అందుకోసం వారు ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ 9 నుంచి 14 వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# అడవులలో చెత్త కాల్చొద్దు: ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు



*చంద్రుగొండ, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి ):*

అడవుల్లో ఎండిన చెత్తను కాల్చడం ద్వారా అడవుల్లో మంటలు రగిలి అటవీ సంపద కాలిపోతుందని ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు సూచించారు. శనివారం మద్దుకూరు సెక్షన్ లోని కంపార్ట్మెంట్ 95 లో 15 హెక్టార్ల మారుజాతి ప్లాంటేషన్ను పరిశీలించి ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అడవులు నరకటం వల్ల వచ్చే నష్టాలను తెలియజేశారు అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలియజేశారు గ్రామాలలో ప్రతి ఒక్కరికి పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపదను కాపాడుకోవడం వల్ల వచ్చే లాభాలను తెలియజేయాలన్నారు. ఆయనతో పాటు సెక్షన్ ఆఫీసర్ అమరేందర్ సింగ్, రామకృష్ణ, బీట్ అధికారి భాస్కర్, బేస్ క్యాంప్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



*బూర్గంపహాడ్, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం సీఎం కప్ కబడ్డీ పోటీలు బూర్గంపాడు జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్, ఎంపిడిఓ జమలా రెడ్డి, ఎంపీఓ సునీల్ శర్మ, బూర్గంపాడు మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని తాహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలా రెడ్డి స్వయంగా కబడ్డీ ఆడుతూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలంబాట...




*దమ్మపేట, డిసెంబర్ 7(ప్రజాజ్యోతి )*

రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు పొలంబాట కార్యక్రమాన్ని శనివారం దమ్మపేట మండలంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యుత్ శాఖ జిల్లా ఎస్సీ మహేందర్ మండల పరిధిలోని గండుగులపల్లి, జగ్గారం గ్రామాలలో పర్యటించి రైతుల విద్యుత్ సమస్యలను తెలుసుకోని పరిష్కార మార్గాలను సూచించారు. ఈ క్రమంలో రైతులందరూ తమ మోటార్ల వద్ద కెపాసిటర్లను వాడి ట్రాన్స్ఫార్మర్ల పై అధిక లోడును తగ్గించాలని, అదేవిధంగా ఆటో స్టార్టర్ల వాడకం నిలిపివేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఈ నందయ్య, అశ్వారావుపేట ఏడీఈ వెంకటరత్నం, ఏఈలు రమేష్ బాబు, సాయికిరణ్, విద్యుత్ సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ గన్ తో బామ్మర్ది పై బావ కాల్పులు

**బామ్మర్ది తొడ లోకి దూసుకో పోయిన బుల్లెట్**

**– పాల్వంచలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన సంఘటన ఇది**



**కొత్తగూడెం కలెక్టరేట్ డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

తన అక్క విషయంలో పాత పాల్వంచ కు చెందిన సిరాజ్ మహమ్మద్ అతని బావ జిలాని మధ్య చెలరేగిన వివాదం కారణంగా సిరాజ్ మహమ్మద్ పై అతని బావ జిలాని ఎయిర్ గన్ తో మూడు సార్లు కాల్పులు జరిపగా, కుడికాలు కు తీవ్ర గాయాలై, ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ఇందుకు సంబందించిన వివరాలు పోలీసులు, స్థానికులు, క్షతగాత్రుని కథనం మేరకు ఈ విదంగా ఉన్నాయి. తిరుమలాయపాలెం మండలం కాకరాయి గ్రామానికి చెందిన జిలానికి, సిరాజ్ వాళ్ళ అక్కతో కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే జిలాని రోజు మద్యం సేవించివచ్చి సిరాజ్ అక్కను అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ, కొట్టేవాడు. వైఖరి మార్చుకోవాలని ఎన్నిసార్లు బామ్మర్ది సిరాజ్ హితవు పలికిన వినకపోవడంతో కొద్దీ రోజుల క్రితం తన అక్కను పాత పాల్వంచలో ఉన్న తన ఇంటికి తీసుకుని వచ్చాడు. ఇది ఇలా ఉండగా ఆరో తారీకు తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో జిలాని తనతో పాటు మరో ఇద్దరిని తీసుకొని వచ్చి, తన ఇంటి తలుపులను పగలగొట్టి, అసభ్యకర మైన పదజాలంతో దూషిస్తూ, దాడి చేసి చంపే ప్రయత్నంలో భాగంగా తన వెంట తెచ్చుకున్న ఎయిర్ గన్నుతో సిరాజ్ పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సిరాజ్ కాలికి గాయమైంది. ఈ విషయమే పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో తన బావ జిలాని పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు సిరాజ్ తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు. బుల్లెట్ తొడ భాగంలో ఉండటంతో ఆపరేషన్ చేసి తొలగిస్తారని వైద్యులు తెలిపినట్లు సిరాజ్ వివరించారు. పోలీసుల అదుపులో నిందితులు ఉన్నట్లు సమాచారం.

## అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తికీ నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**

మండలంలోని కొయగూడెం గ్రామానికి చెందిన పూనెం జగ్గయ్య గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ నేడు తుదిశ్వాస విడ్చిన విషయం తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి జెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, స్థానిక మాజీ సర్పంచ్ కోరం ఉమా, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఎస్టి తెగల్లో వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలి

**తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య**

**టేకులపల్లి, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ భద్రాద్రి జిల్లా కమిటి, జిల్లా అధ్యక్షులు దుగ్గారపు వీరభద్రం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, వట్టం కన్నయ్య రాష్ట్ర కార్యదర్శి, పూనెం బాలకృష్ణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాల్గొని జిల్లా సమస్యలపై చర్చ జరిపి కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది .ఈ సందర్భంగా రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 1996 ఆగస్టు 6వ తారీఖున ఆవిర్భవించడం జరిగింది అని అన్నారు. ప్రధాన డిమాండ్ ఎస్టీ తెగలను వర్రీకరించాలని వారు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు, బహిరంగ సభలు నిర్వహించడం జరిగింది. ఎస్టి వర్గీకరణ డిమాండ్ 1996 నుండి 2024 వరకు కొనసాగుతునే ఉన్నదని వారు ఆరోపించారు. కొంత మంది రాజకీయ నిరుద్యోగులు 2017 సంత్సరంలో లంబాడిలను తొలగించాలనే డిమాండ్ తీసుక వచ్చి, ఆదివాసీ సమాజాన్ని గందరగోళ పరుస్తున్నారు అని వారు అన్నారు. ఈ డిమాండ్ సుధీర్ఘ కాలం కొనసాగే అవకాశం ఉంది. దీని వల్ల నిరుద్యోగులు నస్ట పోతారు. ఉమ్మడిగా ఎస్టి రిజర్వేషన్లు వుండడం వలన లంబాడాలకే లాభం చేకూరుతుంది ఎప్పుడైతే 01/08/2024, భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ, ఎస్టి తెగలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పునిచ్చింది. ఎస్సీలతో పాటు, ఎస్టి లకు కూడా వర్గీకరణ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగినది అని వారు అన్నారు. మొదటి నుండి ఎస్టి వర్గీకరణ కోసం పని చేస్తున్న తుడుం దెబ్బ 2024 ఆగస్టు 3వ తేదీన ములుగు జిల్లా , గోవిందరావుపేట మండలం, పస్రా గ్రామంలో తుడుదెబ్బ రాష్ట్ర కమటీ సమావేశమై ఎస్టి వర్గీకరణ కోసం కమీషన్ నియమించాలని తీర్మానించడం జరిగింది అని అన్నారు. వరంగల్ లో తుడందెబ్బ ఆధ్వర్యంలో ఎస్టి వర్గీకరణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం జరిగితే 15 సంఘాలు హాజరై ఎస్టి వర్గీకరణ కోసం కమీషన్ వేయుటకు అన్ని సంఘాలు ఐక్యం కావాలని తీర్మానం చేయడం జరిగింది. హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్లు, అడ్వకెట్లు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, కులసంఘాలు , మేధావులు ఆదివాసీ సంఘాలు పాల్గొని ఎస్టి వర్గీకరణ చేయవలసిందే అని తీర్మానం చేయడం జరిగింది. ఎస్టి వర్గీకరణ డిమాండ్ తో అన్ని మండల మహసభలు జరిపి, జిల్లా మహాసభలు పూర్తి చేసి, 22,23, డిసెంబర్ 2024న ములుగు జిల్లా, ఏటూరునాగారం గిరిజనభవనంనందు జరపాలని నిర్ణయించడం జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతైనా ఆదివాసీల కష్టాలు తీరుతాయి అనుకుంటే పొడుభుముల చుట్టూ ఫారెస్ట్ అధికారులు కందకాలు తవ్వుతనే ఉంటూ అమాయక గిరిజన ఇబ్బంది పెడుతున్నారు . ఫారెస్ట్ అధికారుల దూకుడును తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాను . పొడుభుముల కోసం, ఆదివాసీలపై పెట్టిన కేసులను వెంటనే రద్దుచేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వస్తే ఏజెన్సీ చట్టాల జోలికి రాదని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, 1 సంవత్సరం కాక ముందే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలల్లో గిరిజనేతరులను ఎన్నిక చేయడం "పేసా" చట్టానికి విరుద్ధం, ఇందిరమ్మ కమిటీల్లో తీసుకున్న గిరిజనేతరులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్టి వర్గీకరణ కోసం కమీషన్ నియమించాలి. ఏజెన్సీలో 29 శాఖలలో 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించి, ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏటూరు నాగారంలో జరుగు రాష్ట్ర మహాసభలలో ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రతి మండలం నుండి 5 గురు మహిళలను, 5 గురు విద్యార్థులను తుడుందెబ్బ మండల కమిటీలే తీసుక రావాలని పిలుపు నిచ్చారు. 22,23, ఆగస్టు 2024న, రాష్ట్ర మహాసభలకు ప్రతి మండలము నుండి మహిళలు, విద్యార్థులు, రైతులు, యువకులు 60 మంది వరకు తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వర్స శ్రీను (రాష్ట్ర కమటీ సభ్యులు), దుగ్గారపు వీరభద్రమ్ (భద్రాద్రి జిల్లా అధ్యక్షులు), చింతవేంకటేశ్వర్లు (జిల్లా ప్రధాన కార్యదర్శి), ఈసం సాంబయ్య, సర్ణపాక కిషన్ రావు, ఇమ్మడి నాగేశ్వర రావు, సుతారి వెంకన్న, మోకాళ్ళ కన్నయ్య, వజ్జ యర్రయ్య, ఈసం క్రిష్ణ, కణితి ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన మండల అధికారులు

**జూలూరుపాడు, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

జూలూరుపాడు గ్రామపంచాయతీ స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను జూలూరుపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ లు ప్రారంభించారు. అథ్లెట్స్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడలు రెండు రోజులు జరగనున్నాయి. గ్రామపంచాయతీ స్థాయిలో ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు ఈనెల 10,11,12 తేదీలలో జరుగు మండల స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తులసీ రామ్, జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, రవికుమార్, శాంత కుమారి, పటేల్, పిడి సురేఖ గ్రామపంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.






## వడ్లు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన.. జెసి వేణుగోపాల్

**జూలూరుపాడు, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**



జూలూరుపాడు మండల వ్యాప్తంగా సహకార సంఘం ఆధ్వర్యంలో కాకర్ల పాపకొల్లు జూలూరుపాడు పడమటి నరసాపురం గ్రామాలలో వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ శనివారం కాకర్లలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన సహకార సంఘం సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు వరి ధాన్యంలో తేమశాతం తక్కువగా ఉండేటట్లు చూసుకోవాలని. ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని. వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున కోతలు త్వరగా ముగించుకోవాలని సూచించారు వరి ధాన్యాన్ని సహకార సంఘాలకు తీసుకొచ్చి విక్రయిస్తే 2300 రూపాయలు క్వింటాకు ధర పలుకుతుందని, అదనంగా 500 రూపాయలు బోనస్ లభిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ స్వాతి బిందు . సీఈఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టేకులపల్లి, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**



టేకులపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. పాత తడికలపూడి 8:00 గంటలకు, స్టేషన్ తడికలపూడి లో 8:30 గంటలకు, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు లో 9:00 గంటలకు, సులానగర్ లో 9:30 గంటలకు , చింతలంక 10:00 గంటలకు, బిల్లుడు తండా 10:30 గంటలకు, 9వ మైలు తండాలో 11:00 గంటలకు, బేతంపూడి 11:30 గంటలకు, సామ్యతండా 12:00 గంటలకు, బోడులో 12:30 గంటలకు , పాతర్లగడ్డ 1:00 గంటకు , బండ వారి గుంపు 1:30 కాంగ్రెస్ ప్రభుత్వంలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# కన్నుల పండుగగా నవభారత్ 45వ క్రీడా సంబరం





**పాల్వంచ(రూరల్),డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):**

పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాల 45వ వార్షిక క్రీడా దినోత్సవ సంబరాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ గారు, విశిష్ట అతిధిగా శ్రీ. కె.ఆర్.వి శ్యాంసుందర్ గారు(సెక్రెటరీ జనరల్, రింగ్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా), (జాతీయస్థాయి టెన్నికాయిట్ ఆటగాడు)మరియు నవ లిమిటెడ్ జి.యం (సి. ఎస్. ఆర్) యం.జి. యం. ప్రసాద్ గారు హాజరయ్యారు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ.యం. వి శ్రీనివాస్ రెడ్డి గారు స్వాగతోపన్యాసం చేశారు, అనంతరం అతిధులు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ కవాతుని తిలకించి,గౌరవ వందనం స్వీకరించారు,ఈ విద్యా సంవత్సరంగాను క్రీడాజ్యోతిని వెలిగించే గౌరవాన్ని సి.బి.ఎస్.ఈ క్లస్టర్ లెవెల్ అండర్ –19 విభాగం నందు గోల్డ్ మెడలిస్ట్ టి. జ్ఞానవి దక్కించుకున్నది,తదనంతరం విద్యార్థులకు అథ్లెటిక్స్ట్రాక్ పై 17క్రీడాంశాల్లో పోటీలను క్రీడా శిక్షకులు నిర్వహించారు, అనంతరం ప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించిన"ఫిట్నెస్ మంత్ర"అనేధారావాహిక నృత్యం వీక్షకులను ఆలోచింపజేసింది,మారుతున్న జీవనశైలిలో మానవ మనుగడకు శరీర వ్యాయామం యొక్క ఉపయోగాలను మరియు వాటి ఆవశ్యకతను చిన్నారులు వారి నటనతో చక్కగా వివరించారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన వివిధ "ఆకృతులు గల పిరమిడ్లు" జాతీయత భావాన్ని పెంపొందింపజేసే "భారత్ కి షాన్" ,'జుంబా'... నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి,పాఠశాల వ్యాయామ శిక్షకులు శ్రీమతి లక్ష్మీ గారు వార్షిక నివేదికను సమర్పించారు,తదుపరి విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది,ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా( ఎస్.పి) రోహిత్ రాజ్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు మానసికోల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు, ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయునికి తరగతి గదిలో స్వేచ్ఛనిస్తే,వారు విద్యార్థులను అత్యున్నత రంగాలలో తీర్చిద్దడం లో సఫలీకృతం అవుతారని తల్లిదండ్రులకు సలహానిచ్చారు. అభ్యసనం అనేది నిరంతర ప్రక్రియని,ఏ వయసులో వారైనా నేర్చుకునే తపన పెరగాలని అన్నారు. నవభారత్ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించడం వలనే, తెలంగాణలోనే అత్యున్నత విలువలు గల విద్యా సంస్థగా నిలిచిందని కొనియాడారు. విశిష్ట అతిధి శ్యాంసుందర్ గారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో జరిగిన క్రీడలను చూసి 1982వ సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన ఏషియన్ క్రీడలను తలపించాయని ఎంతగానో కొనియాడారు.చివరగా పాఠశాల జెండాను అవనతం చేసి బీటింగ్ ద ట్రీట్ తో ఈకార్యక్రమాన్ని ముగించారు. తదనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం వారి కరతాళ ధ్వనులతో అతిధులను సాగనంపారు. ఈకార్యక్రమానికి పాఠశాల వైస్. ప్రిన్సిపాల్ శ్రీమతి. ఎ. శ్రీదేవి గారు సమన్వయకర్తగా వ్యవహరించారు.

## పల్లెకు చేరని వెలుగు

### కొన్ని గ్రామాలకు వెళ్లని ఆర్టీసీ బస్సులు

### ఇబ్బందుల్లో గ్రామస్థులు

### తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలే దిక్కు

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా





**ఇల్లందు, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**

గ్రామీణ ప్రాంతాలకు పక్కా రహదారులు ఉన్నా రవాణా సదుపాయం మాత్రం ఉండడం లేదు. ప్రధానంగా ఆర్టీసీ బస్సులు పల్లెలకు చేరడం లేదు. ఇల్లందు నియోజవర్గం కేంద్రానికి అతిసమీపంలో ఉన్న గ్రామాలకు కూడా సర్వీసులు లేవంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిత్యం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు ఆయా గ్రామస్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ.. అష్టకష్టాలు పడుతున్నారు. మొత్తంగా పల్లెలకు ఆర్టీసీ బస్సులు చేరకపోవడంపై నియోజకవర్గవాసులు పెదవి విరుస్తున్నారు. ఇల్లందు నుంచి ఖమ్మం, కొత్తగూడెం మహబూబాబాద్, వరంగల్, హైదరాబాద్ తో పాటు గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులను పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇల్లెందు బస్ డిపో ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది బస్సులను రద్దు చేయటం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్టాండ్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని, ఈ ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రద్దు చేసిన బస్సు సర్వీస్ లను పునరుద్ధరించాలని ఇల్లందు నుంచి ఖమ్మం,కొత్తగూడెం మహబూబాబాద్, హైదరాబాద్, వరంగల్ తదితర సుదూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు పెంచాలని అలాగే గ్రామీణ ప్రాంతాలకు ముఖ్యంగా మాణిక్యారం ఎల్లన్న నగర్, వీరాపురం, మశివాగు, చీమలపాడు, చెట్టుపల్లి, బోడు, కారేపల్లి, గంగారం తదితర ప్రాంతాలకు బస్సు సర్వీస్ లను నడపాలని డిమాండ్ చేశారు. ఇల్లెందు బస్టాండ్ లో సౌకర్యాలను మెరుగుపరచాలని, ఇంధన సౌకర్యం, మెకానికులను ఏర్పాటు చేయాలని కోరారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిపో అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ, బుర్ర రాఘవులు, పాయం వెంకన్న, ఎదలపల్లి సావిత్రి, ముత్తక్క, ధర్మన్న, వాంకుడోత్ శంకర్, శాంతారావు, మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ జాబితా విడుదల చేసిన కార్యదర్శి దీప్తి

**టేకులపల్లి, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం స్థానిక సంస్థల పోలింగ్ జాబితా గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి ఆధ్వర్యంలో విడుదల చేశారు. స్థానిక ప్రజలు, నాయకులు జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే ఎమ్మటే నా దృష్టికి కానీ, ఎంపీడీవో దృష్టిగాని తీసుకురావాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో నోముల భానుచందర్, లాలు నాయక్, మాలోత్ అశోక్, మామిడిపల్లి సత్యం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద వశాత్తు డివైడర్ ను ఢీ కొన్న ద్విచక్ర వాహనం

### ఇద్దరికీ తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం






**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

పట్టణ పరిధిలోని కెఎస్పి ప్రధాన రహదారి పై ఉన్న డివైడర్ ను ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై అతివేగంగా వచ్చి ఢీ కొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలైయ్యాయి. ఇందుకు సంబందించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. పట్టణ పరిధి లోని పాత పాల్వంచ కు చెందిన కొండపల్లి అన్వేష్, భరత్ అనే ఇరువురు వ్యక్తులు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే శనివారం ద్విచక్ర వాహనం పై అతి వేగంగా వెళుతూ అదుపు తప్పి కెఎస్పి రోడ్డు పై ఉన్న డివైడర్ ను బలంగా ఢీ కొన్నారు. దీంతో అన్వేష్ అనే వ్యక్తికి కాలు విరగటం తో పాటు, తలకు తీవ్ర గాయ మైంది. భరత్ కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పట్టణ అదనపు ఎస్ఐ రాఘవయ్య సంఘటన స్థలానికి చేరుకొని క్షత్రగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.


## అన్నదానానికి భక్తుల వితరణ



**భద్రాచలం, డిసెంబర్ 7(ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో అన్నదానం కోసం ఏపీ లోని ప్రకాశం జిల్లా బాల వెంకటాపురానికి చెందిన బోయల కోనరెడ్డి, వెంకట రత్నమ్మ దంపతులు రూ. లక్ష, అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన పి.అజయ్ కుమార్, విజయలక్ష్మి దంపతులు రూ.లక్ష మొత్తం రూ.2లక్షలు ఆలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## గ్రామాల్లో క్రీడా వాతావరణం

### సీఎం కప్ ఆటలో పోటీలలో సత్తా చాటుతున్న క్రీడాకారులు



**అశ్వారావు పేట, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీల్లో స్థానిక క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. శనివారం అశ్వారావు పేట గ్రామపంచాయతీ స్థాయిలో సీఎం పాటలు పోటీలను స్థానిక గుడ్ న్యూస్ స్కూల్ ఆవరణంలో తహసిల్దార్ కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ఆటల పోటీలలో గుడ్ న్యూస్, బిసి వెల్ఫేర్ బాలురు, బాలికలు మైనారిటీ బాలికాలు, జెడ్ పి హెచ్ ఎస్ బాలికలు, ఏ జి హెచ్ ఎస్ బాలికలు ,పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో ఆటలు పోటీలు సాగగా ఈ కార్యక్రమంలో గుడ్ న్యూస్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ బినయ్ ,ప్రిన్సిపల్ అనీటినీ, లైన్స్ క్లబ్ బాధ్యులు సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీ రామమూర్తి, పలు పాఠశాలల పీఈటీలు పీడీలు పాల్గొన్నారు.

## మాయ మాటలు చెప్పి మోసం చేశారు

### 6 గ్యారంటీలు అంటూ 66 అబద్ధాలు చెప్పారు... బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొట్టి పుల్ల మండల అధ్యక్షుడు బందారు



**అశ్వారావు పేట, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటూ 66 అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొట్టి పుల్ల శ్రీనివాస రావు, మండల అధ్యక్షుడు బందారు చంద్రశేఖర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పేరుకు మేరకు నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సర పరిపాలన పై ఛార్జ్ షీట్ విడుదల చేసి బైక్ ర్యాలీ నిర్వహించి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గుట్టు పుల్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పరిపాలన పూర్తి చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఈ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, ప్రజలను మోసగించేటంలో విజయం సాధించారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నడుస్తుందని తెలంగాణ ప్రభుత్వంలో రైతులు, విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు అన్ని రకాలుగా మోసపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రపంచ బ్యాంకుల వద్ద చేస్తున్న అప్పులతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఈ విషయం సామాన్య ప్రజలకు సైతం అర్థమవుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు బొందపెట్టి బిజెపి పార్టీని విశ్వసిస్తారని అందుకు సభ్యత్వాలు అధికంగా జరగటమే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఇన్చార్జి ప్రశాంత్, ములకలపల్లి మండల అధ్యక్షుడు శంకర్, జల్లిపల్లి అరవింద్, మద్దాల దేవి, యశోద కళ్యాణ్, శ్రావణ్ కుమార్, శీమకుర్తి సుబ్బారావు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సత్వరమే పూర్తిచేయాలి : ఐటీడీఏ పీవో

**భద్రాచలం, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**



గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా మ్యూజియం అభివృద్ధి కోసం జరుగుతున్న పనులను నెలాఖరు నాటికి పూర్తిచేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి పనుల్లో భాగంగా మట్టి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం పీవో మాట్లాడుతూ గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలు, గిరిజన వంటకాలు తయారు చేసి మ్యూజియం తిలకించడానికి వచ్చే యాత్రికులకు అందించేందుకు నిర్మాణం చేపడుతున్న కుటీరాలు, పిల్లలు సరదాగా ఆడుకునేందుకు క్రీడా స్థలం ఏర్పాట్లు, బోటింగ్ సౌకర్యం కోసం చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గిరిజన కళాకృతులతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు ప్రత్యేకంగా హాలు ఏర్పాటు చేయాలని, బయటి వ్యక్తులు మ్యూజియం చూసేందుకు వచ్చే జనాలకు వివిధ రకాల ఆహార పదార్థాల అమ్మకాలు జరుపుకోవడానికి సవరేటుగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మ్యూజియం వెనుక వెదురు ప్లాంటేషన్ నిర్మాణం చేపట్టాలని, పాత కాలపు వేటాడే వస్తువులు, ఆర్చరీ, ఇతర వస్తువులు చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మ్యూజియం ఎంట్రన్స్ నుంచి విద్యుత్ లైట్లు అమర్చాలని, చూపరులకు కనువిందు చేసేలా మ్యూజియంను అందంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్రాజ్, డీడీ మణెమ్మ, ఎఫ్ఎసీ ఉదయ్ కుమార్, డీఈ హరీష్, పంచాయతీ ఈవో శ్రీనివాస్, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, స్టాల్స్ ఏర్పాటు చేసే డిజైనర్లు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డులోనే చెత్త వేయాలి

### డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఐటీడీఏ పీవో

**భద్రాచలం, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి ):**



భద్రాచలం పట్టణ, వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి కొత్తగా నిర్మాణం చేసిన డంపింగ్ యార్డులోనే వేసే విధంగా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శనివారం నాడు భద్రాచలంలోని మానుబోతుల చెరువు దగ్గర కొత్తగా నిర్మాణం చేపట్టి పూర్తయిన డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ,ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని మరియు వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆయన అన్నారు. అలాగే డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త రీసైక్లింగ్ చేయాలని, తడి చెత్త ట్రఫర్ లో వేసి ఎండబెట్టి పౌడర్ చేసి వంట చెరుకు కోసం ఉపయోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త ,పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ముక్కోటి ఏకాదశి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తిచేయాలని, భద్రాచలం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధిహామీ ఓపెన్ ఫోరం

### రూ 25 వేల రికవరీ, 15 వేలు అధికారులకు ఫైన్

**ములకలపల్లి, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**



మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారాలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు మండలంలో జరిగిన రూ 6,88 69,625ల పనులకు సంబంధించి శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపిడిఓ రేవతి అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. ఓపెన్ ఫోరం ఉదయం 10 గంటలకు మొదలై సాయంత్రం 5 గంటలకు ముగిసింది. గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు మండలంలోని 20 పంచాయితీలలో జరిగిన పనులను తనిఖీలు నిర్వహించి ప్రజా వేదిక లో చదివి వినిపించారు. ముఖ్యంగా పంచాయితీలలో ఏర్పటు చేసిన నర్సరీ మొక్కలకు సంబంధించి పంపిణీ రిజిస్టర్లను అధికారులు సరిగా నిర్వహించలేదని తనిఖీల్లో గుర్తించినట్లు తనిఖీ బృందాలు తెలిపాయి. 16 క్రీడామైదానాలలో కొలతల కంటే ఎక్కువ బిల్లు చేసినట్లు గుర్తించారు. మండల మొత్తం జరిగిన పనులలో 25 వేల రూపాయల రికవరీ, రికార్డులు సరిగా నిర్వహించకపోవడంతో కొంతమంది అధికారులకు 15 వేల అపరాధ రుసుము, చెల్లించాలని ప్రొసైడింగ్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి విఓ రమణ, అబూడ్స్ మాన్ నాగప్రకాశ్ ,సీఓ అనిల్, ఎపిఓ హుస్సేన్, ఈసి మురళి ,టి.ఏ లు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని కూతురు సూసైడ్

**అశ్వారావు పేట, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి:**

తల్లి మందలించిందని కూతురు ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావు పేట పట్టణం లోని దండా బత్తుల వారి వీధిలో నివాసముంటున్న సామినేని వెంకన్న బాబు, వరలక్ష్మి కుమార్తె జైస్వరి సాయి (17) స్థానిక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతుంది. శనివారం ఉదయం కాలేజీకి వెళ్లాలి రాత్రి చేసిన కర్రీ వేసుకొని వెళ్లను అని కర్రీ తయారు చేయమని తల్లికి చెప్పింది. కిరాణా షాప్ కు వెళ్లాలి నువ్వే చేసుకుని తీసుకొని వెళ్ళమని కూతురికి చెప్పింది. ఈ నేపథ్యంలోనే తల్లి కూతుర్ల మధ్య వాగ్వాదం జరిగి క్షణికావేశానికి లోనైనా జై శ్వర సాయి తల్లిని కిరాణా షాప్ కి, తండ్రిని గుడికి వెళ్లిన తర్వాత ఇంట్లోకి వెళ్లి ఫ్యానుకు ఉరివేసుకొని సూసైడ్ చేసుకుంది. కొద్దిసేపటి తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన తల్లి తలుపులు వేసి ఉండడాన్ని గమనించి కేకలు వేస్తూ చుట్టుపక్కల వారిని పిలిచింది. వారు తలుపులు బద్దలు కొట్టి లోనికి వెళ్లి చూడగా ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ ఐ యాయాతి రాజు సూసైడ్ చేసుకున్న ప్రదేశానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## 9న ఉచిత నేత్ర వైద్యశిబిరం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి ):**




భద్రాచలం పాత యల్ ఐ సి కార్యాలయం ఎదురుగా అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో వరంగల్ మ్యాక్సివిజన్ ఐ ఆసుపత్రి నిర్వాహకులచే 9వ తేదీన 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు అల్పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వర రావు శనివారం తెలిపారు. ఈ శిబిరంలో రిటైర్డ్ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని వరంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి వస్త్రచికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. ఉచిత భోజన, వసతి సదుపాయం కూడా ఉంటుందని, శస్త్రచికిత్స పూర్తయ్యాక ఆసుపత్రి నిర్వాహకులు మందులు అందించి భద్రాచలం తీసుకుస్తారని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే రిటైర్డ్ ఉద్యోగులు హెల్త్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేవిఎస్ఎల్వీ ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి పాల్గొన్నారు.